మన తెలంగాణ
మంగళవారం 29, జులై 2025

# డిగ్రీలో కొత్తగా ఇంగ్లీష్ సబ్జెక్ట

• మూస పద్ధతికి స్వస్తి.. • విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యం పెంపొందించేలా కొత్త సిలబస్

**మనతెలంగాణ/హైదరాబాద్:** ప్రస్తుత కాలంలో విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందుతున్నా.. వారికి ఇంగ్లీష్ ప్రావీణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడంతో అవకాశాలు అందిపుచ్చుకోవడం వెనుకబడిపోతున్నారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కోర్సుల్లో ఇంగ్లీష్ సబ్జెక్టులో మార్పులకు ఉన్నత విద్యామండలి శ్రీకారం చుట్టింది. మూస పద్ధతికి స్వస్తి చెప్పి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సాంకేతికను జోడించి విద్యార్థులు ఇంగ్లీష్‌లో నైపుణ్యం పొందేలా సిలబస్‌లో మార్పులు తీసుకువచ్చారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలోని కమిటీ డిగ్రీ ఇంగ్లీష్ సిలబస్‌పై కసరత్తు చేస్తుండగా, సోమవారం జరిగిన సమావేశంలో మారిన ఇంగ్లీష్ సిలబస్‌కు ఆమోదం తెలిపారు. మారుతున్నకాలానికి అనుగుణంగా ఇంగ్లీ ష్ లాంగ్వేజ్‌లో విద్యార్థులు నైపుణ్యాలు పెందే విధంగా డిగ్రీలో సిలబస్‌ను రూపొందించారు. ఆచరణాత్మక విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పుచేర్పులు చేస్తూ ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా సిలబస్‌ను రూపొందించారు.



## ఆడియో పాఠాలు.. లెర్నింగ్ మెటీరియల్

డిగ్రీలో నాలుగు సెమిస్టర్లలో విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్ట్ చదవాల్సి ఉంటుంది. అందులో మొదటి సెమిస్టర్‌లో బేసిక్ స్కిల్స్ ఫర్ పర్సనల్ అండ్ సోషల్ కమ్యూనికేషన్,రెండో సెమిస్టర్‌లో అడ్వాన్స్‌డ్ స్కిల్స్ అండ్ ‌‌రిటెన్ కమ్యూనికేషన్, మూడో సెమిస్టర్‌లో స్కిల్స్ ఫర్ ఎఫెక్టివ్ పర్మార్మెన్స్ ఇన్ ఇంగ్లీష్, నాలుగో సెమిస్టర్‌లో మాస్టరింగ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్ సబ్జెక్టులు ఉండనున్నాయి. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ చదవడమే కాకుండా వినడం, రాయడం ద్వారా విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఇంగ్లీష్‌లో నైపుణ్యం పొందేలా కొత్త సిలబస్ ను రూపొందించారు. అందులో ఆడియో పాఠాలు, లెర్నింగ్ మెటీరియల్‌ను పిడిఎఫ్‌లో విద్యార్థులను అందజేయనున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం పొందేలా నూతన సిలబస్‌ను రూపొందించినట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు సైతం సాంకేతికతను ఉపయోగించుకుని టిసాట్ సహకారంతో ఇంగ్లీష్ సబ్జెక్టు నిపుణులతో పాఠాలు బోధించనున్నారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ఎలాంటి అదనపు ఫీజు లేకుండా విద్యార్థులు నిపుణులతో ఇంగ్లీష్ పాఠాలు అందుబాటులోకి రానున్నాయి.

మంగళవారం 29 జులై 2025 నవతెలంగాణ

# ఇంజినీరింగ్ ఫీజులపై నేడు అధికారుల కమిటీ సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కోర్సుల ఫీజుల విధివిధానాల రూపకల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ మొదటి సమావేశం మంగళవారం హైదరాబాద్‌లో జరగనుంది. ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహిస్తారు. ఈ సమావేశంలో అధికారుల కమిటీ సభ్య కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, సభ్యులు ఎ శ్రీదేవసేన, ఎన్ క్షితిజ, ఎం వెంకటేశ్వరరావు, ఎస్ దేవేందర్‌రెడ్డి, కె వెంకటేశ్వరరావు, ఎ కృష్ణయ్యతోపాటు చైర్మెన్ నియమించే ఇద్దరు సబ్జెక్టుల నిపుణులు హాజరవుతారు. 2025-28 బ్లాక్ పీరియెడ్‌కు సంబంధించి ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యాకోర్సుల ఫీజుల ఖరారుకు సంబంధించి విధివిధానాలపై చర్చిస్తారు. సుప్రీంకోర్టు, హైకోర్టు మార్గదర్శకాలు, ఇతర రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఫీజులు వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. కాలేజీలు పాటిస్తున్న ప్రమాణాలు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, ఏఐసీటీఈ, విశ్వవిద్యాలయాల నిబంధనలకు అనుగుణంగా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది నియామకం వంటి అంశాలను ఆ కమిటీ పరిశీలిస్తుంది.

ఆంధ్రప్రభ

మంగళవారం 29- 7-2025

# ఇంగ్లిష్ సిలబస్‌లో మార్పులు

- ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** జాతీయ విద్యావిధానం(ఎన్ఈపీ)లో ఆంగ్ల సిలబస్‌లో మార్పులకు ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీల్లో ఇంగ్లిష్ సిలబస్‌లో మార్పులు చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ప్రధానంగా నాలుగు అంశాలపై వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి అంశాలను ఈ ఏడాది(2025-26) విద్యాసంవత్సరానికి విద్యార్థులకు అవసరమయ్యే విధంగా ఆధునిక సాంకేతిక పద్ధతులతో పాఠ్యాంశాల్లో మార్పులు చేర్పులు చేయనున్నారు. సోమవారం ఉన్నత విద్యామండలి కార్యలయంలో రాష్ట్రంలోని వివిధ వర్సిటీల ఇంగ్లిష్ విభాగాల చైర్మన్లు, హెచ్ఓడీలతో సమీక్షజరిగింది. ఈసందర్భంగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ప్రధానఅంశమైన ఆంగ్ల భాషను సాధారణ విద్యాకోర్సుగా కాకుండా భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగాల్లో, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లలో, కమ్యూనికేషన్‌లో ఉపయోగపడే నైపుణ్యాలపై దృష్టి సారించాలని సూచించారు. లైట్ బట్ టైట్ సిద్ధాంతం కొంతమేర పరిమితంగా ఉన్నా.. భావహిత అంశాలను చేర్చాలని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, చరిత్ర, సామాజిక అంశాలను ప్రతిబింబించే విధంగా పుస్తకాలను తయారుచేయాలన్నారు. ఇలాంటి అంశాలను విద్యార్థులకు నేర్పించడం ద్వారా రేపటి తరాలకు అవి దిశానిర్దేశాలుగా మారుతాయన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) సూచించిన విధంగా ఇతర విషయాలతో అనుసంధానంగా ఇంగ్లీష్ నేర్పించేందుకు ఈ మార్పులు చేస్తున్నట్టు వెల్లడించారు. కొన్ని ప్రధాన అంశాలతో ఈ సిలబస్‌ను మార్చాలని నిర్ణయించారు. ఈ పుస్తకం 200 పేజీలు పీడీఎఫ్ రూపంలో అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఆడియో క్లిప్పింగులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల కోసం పలికే పద్దతుల్లో తరగతుల నిర్వాహణ, టీశాట్ ద్వారా శిక్షణ, ఉపాధ్యాయుల కోసం బోధనా పద్ధతులపై ప్రత్యేక శిక్షణ. మోడల్ ప్రశ్నపత్రాలు పరీక్షల కోసం తగిన మార్గదర్శనం చేయనున్నారు. ఈ మార్పులు వ్యవస్థీకృతంగా రూపొందించిన పాఠాలు, సాధన పద్దతులు విద్యార్థుల భాషా నైపుణ్యాలను మెరుగుపరచడంలో కీలకంగా మారనున్నాయి.

# TGCHE unveils inclusive, skill-based English curriculum for varsities

HANS NEWS SERVICE
HYDERABAD



IN a significant effort to transform English education in public universities, the Telangana Council of Higher Education (TGCHE) convened a strategic meeting on Monday. The purpose of this meeting was to discuss the revision of the undergraduate General English syllabus, which will take effect from the academic year 2025-26. The meeting brought together the Chairs of Boards of Studies and Heads of English Departments from universities across Telangana.

Prof. V. Balakista Reddy, Chairman of TGCHE, emphasized the need for uniformity, fairness, and accessibility. He outlined a forward-looking approach to language learning that focuses on skills necessary for employment and practical communication, rather than rote knowledge.

The revised curriculum aligns with the National Education Policy (NEP) 2020 and adopts a "light but tight" framework. It streamlines content while ensuring conceptual clarity and usability. Central to this effort is the integration of Telangana's cultural and historical narratives into reading materials, creating a more localized and engaging learning experience.

The chairman of TGCHE announced a new technological support system, providing over 200 pages of PDF reading materials that will be distributed to students at no cost. Teacher-recorded audio clips will support correct pronunciation and facilitate spoken English learning. Besides, Teacher orientation sessions will be delivered via the T-SAT Network, offering guidance on pedagogy, digital tools, and evaluation methods, he added.

**DEMOCRATISING EDUCATION**

- **TGCHE to implement revised English syllabus from 2025-26**
- **Curriculum designed for real-world communication and employment readiness**
- **Emphasis on Telangana's local culture and NEP-2020 academic integration**
- **Free digital materials and pronunciation support through audio clips**
- **Step-by-step pedagogy with online teacher training via T-SAT**

The curriculum is built around the four foundational English skills—listening, speaking, reading, and writing—further reinforced through grammar and vocabulary components. All elements will be unified in an integrated learning framework. Additionally, model question papers will be developed to aid in evaluation and preparation.

What distinguishes the new syllabus is its methodical instructional design. Lessons will be prepared by experienced faculty using a clear, step-by-step format that resembles guided problem-solving strategies, making learning more structured and accessible.

Speaking on the initiative, Prof. Reddy stated that the reforms aim to democratize education and reach students from every corner of Telangana. The curriculum is designed to close learning gaps by linking content to real-life scenarios, including various workplaces and digital communication environments.

The purpose of the meeting was not only to outline the reform strategy but also to gather valuable input from subject experts. Through this extensive transformation, TGCHE demonstrates its commitment to modernizing education while maintaining cultural relevance and ensuring equitable access.

THE TIMES OF INDIA, HYDERABAD
TUESDAY, JULY 29, 2025

# English curriculum rejig in all T varsities

**Hyderabad:** The Telangana State Council of Higher Education (TGCHE) on Monday announced the implementation of a revised general English curriculum across all public universities starting from 2025–26 academic year. The decision was made following a meeting of various officials from various state varsities. Chairman V Balakista Reddy stressed need for inclusive syllabus aligned with National Education Policy 2020. TNN

మంగళవారం । 29 । జూలై । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# సరికొత్తగా డిగ్రీ ఆంగ్లం

## ఆంగ్ల సిలబస్‌లో భారీ మార్పులు.. భాష, రచనా నైపుణ్యానికి పెద్దపీట

## కొత్త సిలబస్‌కు విద్యామండలి ఆమోదం.. ఈ ఏడాది నుంచే అమలు

సాక్షి, హైదరాబాద్: ఉన్నత విద్యలో ఆంగ్లం ఉన్నతి పెరగబోతోంది. భాష, రచనా నైపుణ్యానికి పెద్దపీట లభించనుంది. భాషా భాగాల దగ్గర్నుంచి, జాతీయాలు, పదబంధాలను సరికొత్త పద్ధతిలో అందించబోతున్నారు. అందుకు తగ్గట్టుగా డిగ్రీ ఆంగ్ల సిలబస్‌లో గుణాత్మక మార్పులు తెచ్చారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి నేతృత్వంలోని కమిటీ కొత్త సిలబస్‌కు సోమవారం ఆమోదం తెలిపింది. ఈ విద్యా సంవత్సరం నుంచి మారిన సిలబస్ అందుబాటులోకి తీసుకురానుంది. నాలుగు సెమిస్టర్లలోనూ మొత్తం 18 యూనిట్లపై నిపుణులు కసరత్తు చేశారు.




### పర్సనల్, సోషల్ కమ్యూనికేషన్‌కు ప్రాధాన్యం

డిగ్రీ తొలి సెమిస్టర్‌లో ఆంగ్లానికి సరికొత్త చాప్టర్లు తీసుకొస్తున్నారు. 'పర్సనల్, సోషల్ కమ్యూనికేషన్స్'కు ప్రాధాన్యమిచ్చారు. ఆడియో, వీడియోలతో ఆంగ్ల మాటల్లోని ఉచ్ఛారణను అంశంగా జోడించారు. విన్నది అర్థం చెడకుండా చెప్పే విధానం 'క్రాఫ్టింగ్ డిస్క్రిప్టివ్ లాంగ్వేజ్'గా అందిస్తున్నారు. ఒక కథాంశంలోని ప్రతి పదాన్నీ ఎలా పలకాలో చెప్పే చాప్టర్‌ను జోడించారు. ఇక రెండో సెమిస్టర్‌లో రెస్యూమ్ రైటింగ్‌లో సంస్థలను ఆకట్టుకునే పదబంధాన్ని ఎలా చేర్చాలి? వ్యక్తిగత సమాచారం ఎంత శక్తివంతంగా ఉండాలి? అనే స్కిల్‌ను సిలబస్‌లో చేర్చారు. పాతకాలం మాదిరిగా నచ్చిన లేఖ రాయమనే విధానం కాకుండా... కొత్త సిలబస్‌లో వినూత్న లేఖా రచనను 'టైప్స్ అండ్ ఫార్మాట్స్' అంశంగా తీసుకొచ్చారు.

### ఆంగ్ల ఉచ్ఛారణకు మెరుగులు..

మూడో సెమిస్టర్‌లో ఆంగ్ల ఉచ్ఛారణకు మరిన్ని మెరుగులు దిద్దారు. వివిధ దేశాల్లో ఆంగ్ల భాష ఉచ్ఛారణను అందించే ప్రయత్నం చేశారు. మారుతున్న అంతర్జాతీయ రాత విధానంలో మెళకువలను అడ్వాన్స్‌డ్ రైటింగ్ టెక్నిక్స్ రూపంలో చేర్చారు. ఆఖరి సెమిస్టర్‌లో రిపోర్ట్ రైటింగ్‌ను మాస్టర్ స్థాయికి తీసుకెళ్లే సిలబస్‌ను చేర్చారు. ఎడిటింగ్ స్కిల్స్, వృత్తిపరమైన రచనా మెళకువలు ఈ సెమిస్టర్‌లో ప్రత్యేకం.

### విద్యార్థులకు ఆంగ్ల ఆడియో, వీడియోలు



డిగ్రీ ఆంగ్ల సిలబస్ మార్చడమే కాదు... బోధనా శైలి కూడా మారబోతోంది. ఆడియో, వీడియో క్లిప్పింగ్స్‌ను ప్రతి విద్యార్థికీ అందుబాటులోకి తెస్తున్నాం. ఆధునిక ఆంగ్ల పోకడలకు అనుగుణంగా పీడీఎఫ్ ఫైళ్లను ఆన్‌లైన్ ద్వారా అందిస్తాం.

**- ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్**

### ఉన్నతిని పెంచుతాయి



సిలబస్‌లో ప్రతి మార్పు కూడా విద్యార్థి ఉన్నతిని పెంచుతుంది. విద్యార్థి ఆంగ్లంలో మాట్లాడగలిగేలా, రాసేలా సిలబస్ రూపకల్పనలో జాగ్రత్తలు తీసుకున్నాం. మార్కెట్ అవసరాలకు అనుగుణంగానే వాటి రూపకల్పన జరిగింది.

**- ప్రొ.ధన్వంతరి వసుంధర, దోస్త్ అడ్మిషన్ ఆఫీసర్**

### భాషా పరిజ్ఞానం పెంచేందుకే..



ఆంగ్ల భాషలో ప్రస్తుతం మన విద్యార్థులకు కనీస పరిజ్ఞానం కూడా లేని పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే సిలబస్‌లో మార్పులు తెచ్చాం.

**- మిట్టపల్లి రాజేశ్వర్, రీసెర్చ్ డైరెక్టర్, ఉన్నత విద్యామండలి**

సంక్షిప్తంగా...

## ఇంజనీరింగ్ ఫీజులపై కమిటీ సమావేశం నేడు

సాక్షి, హైదరాబాద్: ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల వార్షిక ఫీజులపై పరిశీలనకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ మంగళవారం భేటీ కానుంది. విధివిధానాలపై ప్రధానంగా చర్చిస్తుంది. ఈ సందర్భంగా ఏయే అంశాలను పరిశీలించాలో ఖరారు చేసే వీలుంది. కమిటీ ఏర్పాటు తర్వాత జరిగే తొలి సమావేశం కావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్)లో జరగనున్న ఈ సమావేశానికి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు కూడా హాజరవుతున్నట్టు తెలిసింది. ఇంజనీరింగ్ ఫీజుల నిర్ధారణకు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి చైర్మన్‌గా ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో వివిధ విభాగాలకు చెందిన ఏడుగురిని సభ్యులుగా చేర్చారు. మరో ఇద్దరిని చైర్మన్ నామినేట్ చేయాల్సి ఉంది. ఈ ఇద్దరినీ ఏ విభాగాల నుంచి తీసుకోవాలనే అంశంపై కూడా చర్చిస్తారు. ప్రభుత్వ సలహాదారు కూడా సమావేశంలో పాల్గొంటున్నందున.. కొన్ని కాలేజీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలనే సంకేతాలను ప్రభుత్వం ఇచ్చినట్టు తెలుస్తోంది.

## పీజీ ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఉస్మానియా యూనివర్సిటీ: పీజీ ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీగెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 4 నుంచి ప్రారంభంకానున్న ప్రవేశ పరీక్షల కోసం 24 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రూ.2 వేల అపరాధ రుసుముతో సుమారు 50 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని 8 వర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి 63 వేల దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు. గతేడాది కంటే 12,500 దరఖాస్తులు తగ్గినట్లు తెలిపారు. రేపటి నుంచి (30న) హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. పూర్తి వివరాలకు ఉస్మానియా వెబ్‌సైట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## పాలిసెట్‌లో 18,267 సీట్ల భర్తీ

సాక్షి, హైదరాబాద్: పాలిటెక్నిక్ తుది దశ సీట్లను సోమవారం కేటాయించారు. మొత్తం 115 కాలేజీల్లో 29,449 సీట్లు అందుబాటులో ఉంటే, 18,267 (62 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 11,182 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది పాలిసెట్‌లో 80,949 మంది అర్హత సాధించారు. ఐదు ప్రభుత్వ సంస్థలు, ఒక ఎయిడెడ్ సంస్థలో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయి. సీట్లు పొందిన విద్యార్థులు 30వ తేదీలోగా రిపోర్టు చేయాలని అధికారులు సూచించారు.

ఈనాడు మంగళవారం జులై 29, 2025

# రాష్ట్ర విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యం

- వైద్య విద్య ప్రవేశాల్లో స్థానికతపై సుప్రీంలో బలమైన వాదనలు వినిపించాలని నిర్ణయం
- 5న కేసు సుప్రీంకోర్టు ముందుకు రానుండటంతో మంత్రివర్గంలో చర్చ
- తక్షణమే ఏజీతో చర్చించాలని వైద్య మంత్రికి సీఎం సూచన

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా తీసుకొచ్చిన జీవో నంబరు 33పై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వైద్య విద్యలో 'తెలంగాణ స్థానికత' వివాదంపై కేసు ఆగస్టు 5న సుప్రీంకోర్టులో విచారణకు రానుండడంతో.. సోమవారం మంత్రివర్గ సమావేశంలో ఈ అంశం చర్చకొచ్చింది.

...మిగతా 3లో

# రాష్ట్ర విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశం కావడంతో... వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దీన్ని మంత్రివర్గంలో ప్రస్తావించారు. మంత్రిమండలిలో చర్చించిన అనంతరం... ఇదే అంశంపై అత్యవసరంగా అడ్వొకేట్ జనరల్(ఏజీ)తో చర్చించాలని దామోదర్ రాజనర్సింహకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. దాంతో మంత్రివర్గ సమావేశం జరుగుతుండగానే ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌కు సంబంధించి 'స్థానికత' అంశంపై చర్చించేందుకు ఆయన సోమవారం హైటెక్ సిటీలోని అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. మంత్రి వెంట ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ కూడా ఉన్నారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడేలా కోర్టులో వాదనలు వినిపించాలని, అవసరమైతే సీనియర్ న్యాయవాదుల సహకారం తీసుకోవాలని ఏజీని మంత్రి సూచించారు.

## ఏమిటీ ఈ స్థానికత గొడవ?

◆ వైద్య విద్యలో... ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో చేరడానికి రాసే నీట్ పరీక్షకు ముందు... వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివిన వారినే ఇక్కడ స్థానికులుగా. స్పష్టంచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2024 జులై 19న జీవో ఇచ్చింది. దీని ప్రకారం తెలంగాణ స్థానిక కోటాలో వైద్య విద్యలో సీటు పొందాలంటే... ఇక్కడ 9, 10, 11, 12 తరగతులను వరుసగా చదివి ఉండాలి.

◆ అంతకుముందున్న స్థానికత ఉత్తర్వుల్లో... 6 నుంచి 12వ తరగతి వరకు మెజార్టీ విద్యను తెలంగాణలో చదివితే సరిపోయేది. అంటే ఏడేళ్లలో గరిష్ఠంగా నాలుగేళ్లు తెలంగాణలో చదివిన వారికి ఇక్కడ స్థానికులుగా అర్హత లభిస్తుంది. ఈ కోటాలో 85% సీట్లు, అన్‌రిజర్వ్‌డ్ కోటాలో 15% సీట్లు ఉండేవి. గత పదేళ్లపాటు ఉమ్మడి రాష్ట్ర నిబంధనలనే వర్తింపజేయడంతో 15% సీట్లలో తెలంగాణతోపాటు ఏపీ విద్యార్థులూ పోటీపడేవారు. ఇప్పుడు పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో 15% అన్‌రిజర్వ్‌డ్ సీట్లు తీసేసి.. మొత్తం 100% సీట్లను తెలంగాణ విద్యార్థులకే వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం గతేడాది జీవో తీసుకొచ్చింది.

◆ విద్యా శాఖలో... బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చర్, బీఎస్సీ వెటర్నరీ సైన్స్ లాంటి అండర్ గ్రాడ్యుయేట్(యూజీ) కోర్సుల్లో ప్రవేశాలకు తెలంగాణ స్థానికత అంటే గతంలో మాదిరిగా 6 నుంచి 12వ తరగతి చదువును ప్రామాణికంగా తీసుకుంటారు. ఇందులో తొలుత 9 నుంచి ఇంటర్ వరకు వరుసగా నాలుగేళ్ల చదువును చూస్తారు.

◆ ఒకవేళ 9 నుంచి ఇంటర్ వరకు వరుసగా నాలుగేళ్ల చదువు తెలంగాణలో లేకుంటే... 6 నుంచి ఇంటర్ వరకు ఏడేళ్లలో నాలుగేళ్లు రాష్ట్రంలో చదవాలి. అంటే 6 నుంచి 9వ తరగతి వరకు, 7 నుంచి 10వ తరగతి వరకు చదివినా స్థానికుడిగా పరిగణిస్తారు. వీరికి 85% సీట్లను కేటాయిస్తారు. అన్ రిజర్వ్‌డ్‌గా పిలిచే స్థానికేతర కోటా 15 శాతానికి రాష్ట్రంలో చదివిన పిల్లలతోపాటు గతంలో మాదిరిగానే మరో మూడు కేటగిరీల వారూ పోటీపడొచ్చు.

## ఎవరి వాదన వారిది

ఒకవైపు కోర్టులో తుది నిర్ణయం రాకముందే... అడ్మిషన్ల ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు గతేడాది స్థానికత వివాదంలో కోర్టును ఆశ్రయించిన సుమారు 100 మందికి వైద్యవిద్యలో సీట్లు కేటాయించారు. ఇది జరిగి ఏడాది గడిచింది. ఇప్పుడు మళ్లీ అదే జీవోతో ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇవ్వడంతో... మరోసారి విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తెలంగాణవాసులమైనా వేర్వేరు కారణాలతో ఇతర రాష్ట్రాల్లో 9, 10 తరగతులు చదివితే... స్థానికత వర్తించడం లేదని, తమకు అన్యాయం జరుగుతోందంటూ తెలంగాణ విద్యార్థులు కోర్టుకు విన్నవిస్తున్నారు. పైగా విద్యాశాఖ తరహాలో 15% అన్‌రిజర్వ్‌డ్ కోటా ఉంటే... ఒకవేళ ఇతర రాష్ట్రాల్లో చదివినా తెలంగాణవాసులైతే ఆ కోటాలో సీటు పొందే అవకాశముండేదని వారు చెబుతున్నారు.

**తెలంగాణ ఆరోగ్యశాఖ మాత్రం...** ఏడేళ్ల వ్యవధిలో గరిష్ఠంగా నాలుగేళ్లను పరిగణనలోకి తీసుకుంటే.. కొందరు విద్యార్థులు నాలుగేళ్లు చదవకపోయినా 6, 7 లేదా 8, 9 తరగతులు ఇక్కడే చదివినట్లు తప్పుడు ధ్రువపత్రాలతో వైద్య విద్యలో సీట్లు పొందుతున్నారని, ఇదే వ్యవహారం కాళోజీ వర్సిటీ పరిశీలనలోనూ వెల్లడైందని చెబుతోంది. అందుకే తాము 9 నుంచి 12 వరకు వరుసగా తెలంగాణలోనే చదివి ఉండాలనే నిబంధన తీసుకొచ్చామంది.

మంగళవారం | హైదరాబాద్
29.07.2025
www.v6velugu.com
ప్రభాత వెలుగు

# మరింత ఈజీగా ఇంగ్లీష్

- డిగ్రీ ఇంగ్లీష్‌లో కొత్త సిలబస్
- తొలిసారిగా లెర్నింగ్ మెటీరియల్, వర్క్ బుక్
- బేసిక్స్ నుంచి ప్రొఫెషనల్ వరకు పాఠాలు
- నాలుగు సెమిస్టర్లలో 20 క్రెడిట్స్



**హైదరాబాద్,వెలుగు:** డిగ్రీలో ఇంగ్లీష్ సబ్జెక్టును మరింత సులభతరం చేసేందుకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ ఈ) చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా డిగ్రీ ఇంగ్లీష్ కొత్త సిలబస్‌ను తీసుకొచ్చింది. నాలుగు సెమిస్టర్ల సిలబస్ ను రెడీ చేసి, యూనివర్సిటీలకు పంపించింది. సోమవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌లో ఇంగ్లీష్ సబ్జెక్టు సిలబస్‌పై కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనిలో ఇంగ్లీష్ సబ్జెక్టు ఎక్స్‌పర్ట్‌లు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్‌లు పాల్గొన్నారు. సిలబస్‌ను ఫైనల్ చేశారు. విద్యార్థులకు ఇంగ్లీష్‌ను మరింత సులభతరం చేసే లక్ష్యంతో స్కిల్స్ బేస్డ్ సిలబస్‌ను రూపొందించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ -2020 గైడ్‌లైన్స్ కు తగ్గట్టు మార్పులు చేశారు.

**స్టూడెంట్లకు లెర్నింగ్ మెటీరియల్**

కొత్త సిలబస్ అమలులో భాగంగా.. విద్యార్థులకు తొలిసారిగా ప్రత్యేక లెర్నింగ్ మెటీరియల్ ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది.200 పేజీల మెటీరియల్ ఇవ్వనున్నారు. దీనికితోడు ఒక్కో యూనిట్ ను, సబ్జెక్టు ఎక్స్‌పర్ట్ ఆడియోనూ అందించనున్నారు. టీసాట్ ద్వారా ఓరియంటేషన్ క్లాసులనూ ఇప్పించేలా ప్లాన్ చేశారు. వర్క్ బుక్ నూ స్టూడెంట్లకు అందించనున్నారు. టీచర్లకూ ఉపయోగపడేలా స్పెషల్ హ్యాండ్ బుక్ కూడా ఇవ్వనున్నారు.

**సిలబస్‌లో తెలంగాణ సంస్కృతి, చరిత్ర**

ఇంగ్లీష్ కొత్త సిలబస్‌లో బేసిక్ స్కిల్స్ నుంచి ప్రొఫెషనల్ ఆర్టికల్స్ రాసేలా స్టూడెంట్లకు తర్ఫీదు ఇవ్వనున్నారు. ఉద్యోగ అవకాశాల్లో ఉపయోగపడేలా కొత్త సిలబస్ ను రూపొందించారు. నిజజీవిత పరిస్థితుల్లో ఉపయోగించే ఇంగ్లీష్‌పై ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. మాట్లాడటం, రాయడం, చదవడంపైనా దృష్టి పెట్టారు. ఫస్ట్ సెమిస్టర్‌లో బేసిక్ ఫౌండేషన్ స్కిల్స్ తో పాఠాలు ప్రారంభమై.. వ్యాసాల రచన వరకూ పాఠాలు పెట్టారు. సిలబస్ లో తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలు, చరితను పెట్టారు. ఇంగ్లీష్ సబ్జెక్టు నాలుగు సెమిస్టర్లకు తయారు చేయగా, ఒక్కో సెమిస్టర్‌కు ఐదు క్రెడిట్స్ చెప్పున మొత్తం 20 క్రెడిట్స్ ఉండనున్నాయి.

**అందరికీ అర్థమయ్యేలా సిలబస్**

డిగ్రీ ఇంగ్లీష్ సిలబస్ అందరికీ అర్థమయ్యేలా రూపొందించాం. సిలబస్ ను 'లైట్ బట్ టైట్' అంటే తక్కువ కంటెంట్.. స్పష్టమైన సబ్జెక్టు అనే రీతిలో తయారు చేశాం. యూజీసీ,ఎన్ఈపీ మార్గదర్శకాలకు తగ్గట్టు సిలబస్, క్రెడిట్స్ ను పెట్టాం. స్టూడెంట్లకు ప్రతి యూనిట్ కు 20 పేజీల లెర్నింగ్ మెటీరియల్, వర్క్ బుక్ అందించనున్నారు. సబ్జెక్టుతో పాటు స్కిల్స్ నూ నేర్పించాలని నిర్ణయం తీసుకున్నాం.

**-బాలకిష్టారెడ్డి, టీజీసీహెచ్ఈ చైర్మన్**

## పాలిటెక్నిక్ కాలేజీల్లో 18,267 మందికి సీట్లు

**హైదరాబాద్, వెలుగు:** పాలిసెట్-2025 ఫైనల్ ఫేజ్ సీట్ల అలాట్మెంట్ ప్రక్రియ పూర్తయింది. మొత్తం 62శాతం సీట్లు నిండాయని అధికారులు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా115 పాలిటెక్నిక్ కాలేజీలు ఉండగా, 29,449 సీట్లున్నాయి. ప్రస్తుతం 18,267 మందికి సీట్లు అలాట్ చేసినట్టు టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. మరో 11,182 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాగా, సర్కారు కాలేజీల్లో 77.9%, ప్రైవేటు కాలేజీల్లో 47శాతం సీట్లు నిండాయని చెప్పారు. ఈ నెల 30లోగా కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు. సీఎస్ఈలో 5,022 సీట్, ఈఈఈలో 3,424 సీట్లు భర్తీ అయ్యాయి.




బీహార్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పార్లమెంటు ఆవరణలో సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్లకార్డును ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా, డిఎంకె ఎంపి కనిమొళి కరుణానిధి తదితరులు

# ఆ ముగ్గురు 'ఎన్‌కౌంటర్'

>> సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. సులేమాన్ గతంలో పాకిస్తాన్ ఆర్మీలో పనిచేసాడు. ఆసమయంలో హాషీమ్ మూసాగా పిలువబడేవాడు. పహల్గాంలోని బైసారన్‌లోయలో జరిగిన ముష్కర దాడికి అతడుకూడా కీలకమే. వీరు ఒక్కొక్కరిపైనా జమ్ముకాశ్మీర్‌పోలీసులు రూ.20 లక్షల రివార్డు చొప్పున ప్రకటించారు. కాశ్మీర్‌లోని ఆర్మీ చినార్‌కార్ప్స్ అధికారికంగా ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రకటనచేసింది. లిద్వాస్‌లో ఆపరేషన్ మహాదేవ్ కొనసాగిందామని, ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు తెలిపింది. చనిపోయిన ముగ్గురుకూడా అత్యంత కీలకమైన కమాండర్ల హోదాలో ఉన్నవారేనని భావిస్తున్నారు. నిఘా వేగుల సమాచారం పరిసరాల్లోని నివాసితులు, గొర్రెల కాపరుల నుంచి సమాచారం సేకరిస్తున్న సైన్యం నెలరోజులముందునుండే గట్టిప్రణాళికతో నడుస్తోంది. హర్వాన్‌లోని ముల్నార్‌ప్రాంతంలో ఈ ఆపరేషన్‌ను ముందుప్రారంభించింది. ఆ తర్వాత ఉగ్రవాదులున్న ప్రాంతాలకు వెళ్లింది. ఆపరేషన్ మహాదేవ్‌లో సైన్యం ఉగ్రవాదులు ముగ్గురు గొయ్యిని తవ్వి వాటిపై షామియానాను వేసుకుని అక్కడినుంచే కార్యకలాపాలు సాగిస్తున్నారు. దట్టమైన అటవీప్రాంతంలో ఈ టెంట్ శిబిరాన్ని గుర్తించిన పోలీసులు వెంటనే ఆప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించారు. శిబిరంలో ఎకె47 రైఫిళ్లు, 17 రైఫిల్ గ్రేనేడ్లు, ఇతర ఆయుధాలు, ఆయుధ సామగ్రిని అక్కడినుంచి స్వాధీనంచేసుకున్నారు. జమ్ముకాశ్మీర్‌లో ఈ ఉగ్రవాదులు భారీ పేలుళ్లకే పథకరచన చేసినట్లు జాయింట్ ఆపరేషన్ అధికారులు పేర్కొంటున్నారు. శ్రీనగర్ సమీపంలోని హర్వాన్, దాచిగామ్ అటవీప్రాంతాల్లో జరిపిన గాలింపు చర్యలతోనే ఉగ్రవాదులు కాల్పులుప్రారంభించడంతో సైన్యం ఎదురుకాల్పులుజరిపింది. హర్వాన్‌లో ఇప్పటికీ ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని కాశ్మీర్ ఐజిపి వికె బిర్డి చెప్పారు. పహల్గాంప్ దాడికి నిరసనగా ఆపరేషన్ సింధూర్‌పేరిట రక్షణమంత్రిత్వశాఖ మెరుపుదాడులునిర్వహించి పాక్ ఉగ్రస్థావరాలన్నింటినీ ధ్వంసంచేసిన సంగతి తెలిసిందే.

# 'సిందూర్' నిదర్శనం

>> సోమవారం నాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు.

ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనో కాదన్నారు. 2025 మే 10వ తేదీన మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు దాదా ఇండియాపై క్షిపణులు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్400, ఆకాశ్ మిస్సైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్తాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయుసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్తాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

ఎలాంటి ఒత్తిడి లేదు, ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేది పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. విమానాల కూల్చివేతపై ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవుననేదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అనిఅడగవచ్చని, అందుకు అవుననేదే తన సమాధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికు లెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.



# కొత్త జడ్జీల నియామకం

>> పడుతున్నాయి. ఈ నియామకాలతో గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహియుద్దీన్ త్వరలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. న్యాయవాదుల అనుభవం, నిబద్ధత, న్యాయపరమైన ప్రతిభను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే సుప్రీంకోర్టు కొలీజియం వారిని ఎంపిక చేసింది. కాగా సోమవారం దేశ వ్యాప్తంగా పలు హైకోర్టులకు 19 మంది జడ్జీలు,అదనపు జడ్జీలు నియమితులయ్యారు. తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు,నలుగురు అదనపు జడ్జీలు,ఇక అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలు నియమితులయ్యారు.

# రేపో, మాపో!

>> హైదరాబాద్ చేరుకున్న కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్.. ప్రభుత్వానికి తుది నివేదిక ఇచ్చే ముందు లీగల్ అంశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.న్యాయపరంగా ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఫైనల్ రిపోర్ట్‌ను పీసీ ఘోష్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# పెరిగిన రవాణ సర్వీసు చార్జీలు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,జులై 28,ప్రభాతవార్త:** తెలంగాణలో పలురకాల రవాణా సర్వీసు ఛార్జీలను పెం చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవాణాశాఖ అధికారులు ఇందుకు సంబం ధించిన వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. ఫైనాన్స్ పై వెహికల్స్ తీసుకున్న వారికి హైపొథికేషన్ ఫీజును రూ.2,135 నుంచి ఏకంగా రూ.3,135కు పెంచేశారు. లెర్నర్స్ లైసెన్సు, డ్రైవింగ్ టెస్ట్ ఫీజుల ఛార్జీ లు రూ.335 నుంచి రూ.440కి పెంచారు. టూవీలర్, కారు లెర్నర్స్ లైసెన్స్ ఫీజు రూ. 450 నుంచి రూ.585కు పెంచారు.గతంలో డ్రైవింగ్ టెస్టుకు రూ.1035 వసూలు చేస్తే.. ప్రస్తుతం దానిని రూ.1135కు పెంచారు. వెహికల్ యాజమాన్య బదిలీ ఫీజు రూ.935 నుంచి రూ.1805కు పెంచేశారు. ఆటో రిక్షా డ్రైవింగ్ టెస్ట్ ఫీజును రూ.800 నుంచి రూ.900గా ఫిక్స్ చేశారు. వాహనాల ఆర్సీల కాలపరిమితి, నేషనల్ పర్మిట్ల ఫీజుల్ని కూడా పెంచడంతో.. వాహనదారులకు షాక్ తగిలినట్లయింది.

# కదలని 'బనకచర్ల'

>> కలిసి.. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకోవాలని.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు భవిష్యత్తులో కలిగే సమస్యలను వివరించింది. దీంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం సమర్పించిన ఫైల్‌ను కేంద్రం జలశక్తి మంత్రిత్వ శాఖ పక్కన పెట్టింది.ఆ తర్వాత.. ఇటీవల ఢిల్లీ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల సీఎంలు నారా చంద్రబాబు , రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలు ఈ సందర్భంగా వీరు చర్చించారు. అనంతరం ఈ అంశంపై నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలంటూ ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి ఇరు రాష్ట్రాల భారీ నీటి పారుదల శాఖ మంత్రులతోపాటు ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎవరికీ అన్యాయం జరగకుండా నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయానికి వచ్చారు.

## వారం - వర్జ్యం

29-07-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
పంచమి రా.12.49
ఉత్తరఫల్గుణి రా.7.31
వర్జ్యం : తె.4.46-6.31
దు.ఉ.8.23-9.15, 2) రా.11.51-12.43
శుభసమయం:ఉ.7.30-8.15, సా.6.46-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

మేషం : గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

వృషభం: కొత్త బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

మిథునం: బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా వుంటాయి.

కర్కాటకం : నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

సింహం:రాజకీయ, కళారంగాల వారికి అన్ని విధాలుగా అనుకూలమైన సమయం. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

కన్య : వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు సన్నిహితుల సాయంతో బయట పడతారు.

తుల : పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వృత్తి, వ్యాపారా లలో స్వల్ప లాభాలు పొందుతారు.

వృశ్చికం:బాధ్యతలు పెరిగి ఉక్కిరి బిక్కిరి రాగలరు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

ధనుస్సు: కాంట్రాక్టులు లాభిస్తాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. స్వల్పధనలాభం పొందుతారు.

మకరం: ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

కుంభం:రాజకీయ, కళా, వ్యవసాయ రంగాలలోని వారికి అన్ని విధాలా కలిసి వచ్చే సమయం.వాహనాల పట్ల జాగ్రత్త అవసరం.

మీనం : పనులు అనుకున్న విధంగా పూర్తికాగలవు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిసిల 42% రిజర్వేషన్లకోసం ఛలో ఢిల్లీ

>> రెండు ఈ బిల్లులు మార్చి 22న రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపించింది.మార్చి 30వ తేదీ నాడు ఈ బిల్లులను రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. ఇప్పటికీ ఆ బిల్లులు రాష్ట్రపతి వద్దే పెండింగ్‌లో ఉన్నాయి.బీసీల రిజర్వేషన్ల పెంపు నిర్ణయంపై రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ ముడిపడి ఉంది. మూడు నెలల్లోనే ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఈ నెలాఖరులోపు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. అందుకే బీసీల రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని రాష్ట్ర కేబినేట్ నిర్ణయం తీసుకుంది. మరోవైపు గతంలో పదేండ్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ బీసీలకు తీరని ద్రోహం చేశారు. అన్ని సామాజిక వర్గాల రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటకూడదని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో ప్రత్యేక నిబంధనను పొందుపరిచారు. కేసీఆర్ తెచ్చిన ఈ చట్టం బీసీల రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారింది. కేసీఆర్ బీసీలకు చేసిన ద్రోహాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం మొన్న జులై10వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆ చట్టాన్ని సవరించాలని నిర్ణయం తీసుకుంది. చట్ట సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని తీర్మానించింది. చట్టంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ నిబంధనను ఎత్తివేసేలా సవరణ ఆర్డినెన్స్ ఫైల్‌ను జులై 14వ తేదీన ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. ఈ ఆర్డినెన్స్ ఫైలును కూడా గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపించినట్లు ప్రభుత్వానికి సమాచారం అందింది. అందుకే బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్ను వెంటనే ఆమోదించాలని రాష్ట్ర కేబినేట్ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయటంతో పాటు ఆగస్టు 5, 6, 7 తేదీల్లో జాతీయ స్థాయిలో అవసరమైన కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. కాగా, 5,6,7 తేదీల్లో దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కాంగ్రెస్ కూటమి ఎంపీలు,రాజ్యసభ సభ్యులు,తెలంగాణలోని అన్ని పార్టీల నేతలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపీలు,రాజ్య సభ సభ్యులు ఢిల్లీకి వెళ్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు తెలిపారు. తెలంగాణలోని ప్రతి బీసీ బిడ్డ ఢిల్లీకి రావాలి,బీసీ మేధావులు,కుల సంఘాల ప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు ఢిల్లీకి వచ్చి బీసీలు 42శాతం రిజర్వేషన్లు తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయితీలకు కేంద్రం నుంచి నిధులు రావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు గడువులోగా నిర్వహించాల్సి ఉందన్నారు. బీజేపి నాయకత్వానికి కార్యకర్తలతో సహా పార్టీలో ఉన్న బీసీ నాయకులు అరవింద్,బండి సంజయ్,ఈటల రాజేందర్,ఆర్.కృష్ణయ్య,లక్ష్మణ్ కేంద్రంపై ఒత్తిడి చేసి రాష్ట్రపతి దగ్గర ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేయాలని కోరారు. బీజేపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, బీజెపి బీసీ నాయకత్వం దాన్ని ఖండించి బలహీన వర్గాలకు మద్దతు తెలపాలని కోరారు. గతంలో కేశవరావు, తాను,వాకిటి శ్రీహరి,మహేశ్‌కుమార్‌గౌడ్,బీసీ వర్గాల ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీల అందరం కలిసి చేతులెత్తి దండం పెట్టామని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం లాగా స్ఫూర్తి దాయకంగా బలహీన వర్గాలకు అవకాశం వస్తుందన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు పలికి ఇప్పుడు ఈ బిల్లుకు మోకాలు అడ్డుతున్నారని, కడుపులో కత్తులు పెట్టుకుని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి నేతలపై విమర్శలు చేశారు.

**అంతరాష్ట్ర చెక్ పోస్ట్‌లు రద్దు**

రవాణా శాఖ కు సంబంధించి రాష్ట్రంలో ఉన్న అంతరాష్ట్ర చెక్ పోస్టులను రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సరిహద్దుల్లో మొత్తం 15 చెక్ పోస్టులు ఉన్నాయి. జాతీయ రహదారులపై రవాణాకు ఇబ్బంది లేకుండా చెక్ పోస్టులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కూడా అన్ని రాష్ట్రాలకు సూచించింది. చెక్ పోస్టులు సిబ్బంది కాకుండా ఇకపై వాహన్, అడ్వాన్స్‌డ్ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ కొనసాగుతుంది. కోర్ తెలంగాణ అర్బన్ సిటీ ఏరియాతో పాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్స్‌లో మైక్రోబ్రూవరీస్ ఏర్పా టుకు కేబినెట్‌ఆమోదం తెలిపింది. మైక్రో బ్రూవరీస్ చట్టాని కి పలు సవరణలు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.



జార్జియాలోని బతూమీలో సోమవారం చెస్ చాంపియన్‌షిప్ ఫైనల్లో కోనేరు హంపితో దివ్య దేశ్‌ముఖ్

# వరల్డ్ చెస్ చాంపియన్‌గా దివ్య దేశ్‌ముఖ్

>> పావులతో ఎత్తులు వేసింది. అయితే ఈ టై బ్రేక్‌లో హంపి చేసిన తప్పిదాల ఫలితంగా దివ్య చాంపియన్‌గా అవతరించింది. టై బ్రేక్‌లలో 10 నిముషాల చొప్పున రెండు రాపిడ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ప్రతీ కదలిక తర్వాత 10 సెకన్ల ఇంక్రిమెంట్ ఉంటుంది. స్కోరు సమంగా ఉంటే ప్రతీ కదలిక తర్వాత మూడు సెకన్ల ఇంక్రిమెంట్‌లతో రెండు, ఐదు నిముషాల మ్యాచ్‌లు ఆడతారు. టై కొనసాగితే ప్రతీ కదలిక తర్వాత రెండు సెకన్ల ఇంక్రిమెంట్‌లతో మూడు నిముషాల చొప్పున రెండు బ్లిట్జ్ మ్యాచ్‌లు ఆడాలి. ఈ గెలుపుతో దివ్య గ్రాండ్ మాస్టర్‌గా ప్రమోషన్ పొందడంతో పాటు, క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించింది. హంపిపై గెలిచిన అనంతరం దివ్య తీవ్ర భావోద్వేగానికి లోనైంది.. ఇలా నేను గ్రాండ్ మాస్టర్ అవుతానని అసలు ఊహించ లేదు. ఈ విజయం నాకు ఎంతో విలువైనది. నా విధిరాతలో ఇది ఉంది. ఈ టోర్నమెంట్ ఆరంభానికి ముందు నాకు ఈ హోదా లేదు. ఇంకా నేను సాధించాల్సినవి చాలానే ఉన్నాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమే అంటూ దివ్య ఎమోషనల్ అయింది.

# ఇక మీనాక్షి పాదయాత్ర

>> ఐదు గంటలకు పాదయాత్ర అక్కడ రాత్రి బస, తెల్లవారి ఆగస్టు2న ఉదయం 11గంటలకు శ్రమదానం మధ్యాహ్నం 3గంటలకు కార్యకర్తలతో సమావేశమౌతారు. ఆగస్టు2 సాయత్రం ఐదు గంటలకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో పాదయాత్ర,ఆగస్టు 3న శ్రమదానం,కార్యర్తలతోమీటింగ్‌లో పాల్గొంటారు. ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌లో ఆగస్టు 2 సాయంత్రం ఐదు గంటలకు పాదయాత్ర అక్కడే రాత్రిబస, ఆగస్టు4న శ్రమదానం కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. ఆగస్టు 4చొప్పదండి నియోజకవర్గంలో పాదయాత్ర,రాత్రి బస తెల్లవారి ఆగస్టు5న శ్రమదానం మధ్యాహ్నం 3గంటలకు కార్యకర్తలతో సమావేశం,ఆగస్టు5 సాయంత్రం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో సాయంత్రం ఐదుగంటలకు శ్రమదానం ఆగస్టు 6న శ్రమదానం కార్యకర్తలతో సమావేశం జరుపుతారు. 810 కిలోమీటర్ల దూరం కవర్ చేస్తూ, వారం రోజుల పాటు కొనసాగనుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, ప్రజలతో మమేకం కావడం, పార్టీలో కొత్త, పాత నాయకుల మధ్య సమన్వయాన్ని కల్పించడం ప్రభుత్వ విధానాలు, పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ పాదయాత్ర సాగనుందని తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్ పర్యటనకు సమన్వయకర్తలుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఆఫీసు కోర్డినేటర్లు కొత్తూరి వెంకటేశ్,జూరాల ధనలక్ష్మి,డా.పుల్ల అనిల్‌కుమార్ ఉంటారు.

**స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై సమూలో చనలు..**

కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై మీనాక్షి నటరాజన్ స్థానిక కార్యకర్తలతో చర్చిస్తారని పరిగి ఎమ్మెల్యే రామోహ్మన్‌రెడ్డి తెలిపారు. పరిగి రంగాపూర్‌లో సాయంత్రం ఐదుగంటలకు పాదయాత్ర చేస్తారని తెలిపారు. రంగాపూర్‌లో ఉదయం శ్రమదానం మధ్యాహ్నం కార్యకర్తలతో సమావేశం అవుతారని తెలిపారు. దశలవారిగా రాష్ట్రంలో ఆమె పాదయాత్ర,శ్రమదానం ఉంటుందనితెలిపారు. గాంధీభవన్‌లోఈమేరకు ఆయన విలేఖరులతో మాట్లాడినారు.

# 'సృష్టి' మోసాలపై హెచ్‌ఆర్‌సి ఆగ్రహం

>> అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విశాఖపట్నం, విజయవాడతో పాటు సికింద్రాబాద్, కూకట్‌పల్లి, కొండాపూర్‌లో బ్రాంచ్‌లు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వాటిల్లో తనిఖీలు నిర్వహించి గతంలో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో సంతానం కోసం చికిత్స తీసుకున్న వారి వివరాలను స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించే ప్రక్రియ కూడా ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే వారికి ఫోన్ చేస్తే తమ తప్పిదాలు కూడా ఎక్కడ బయటపడతాయోననే భయంతో వారు సరైన సమాధానం ఇవ్వడం లేదని సమాచారం. మరికొందరు ఫోన్లు స్విచ్చాఫ్ చేసుకున్నట్లు తెలుస్తోంది.

**నవజాత శిశువుల విక్రయాల ముఠా..**

డాక్టర్ నమ్రతను ఆశ్రయించిన దంపతుల్లో చాలామందికి సరోగసీ నిర్వహించకుండానే నవజాత శిశువులను కొనుగోలు చేసి వారికి అందించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు మొత్తం ఎంతమంది దంపతులకు సరోగసీ నిర్వహించింది.. అసలు సరోగసీ నిర్వహించిందా? లేక అందరినీ ఇలానే మోసం చేసి నవజాత శిశువులను కొనుగోలు వారికి అప్పగించిందా? వీటన్నింటిపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలన జరుపుతున్నట్లు సమాచారం. అలాగే నవజాత శిశువులను కొనుగోలు చేయడానికి మరెవరైనా సహకరించారా అనే కోణాల్లోనూ దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు చెప్పారు. త్వరలోనే నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన సరోగసీ, నవజాత శిశువుల విక్రయాల తతంగాన్ని చేధిస్తామని పోలీసు వర్గాలు వెల్లడించాయి.



పార్లమెంట్ ఆవరణలో సోమవారం కేంద్ర మంత్రి పియూష్ గోయల్, డిఎంకె ఎంపి తిరుచ్చి శివతో మాట్లాడుతున్న మక్కల్ నీధి మైయం ఎంపి కమల్ హాసన్

# అద్దె భవనంలోనే 'ఉన్నత విద్య'

>> ఉన్నత విద్యా మండలి అధికారులు తెలిపారు. అయితే దీంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు 2014 జూన్ వరకు అద్దెను చెల్లిస్తూ ఉన్నత విద్యా మండలి కొనసాగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏపీ ఉన్నత విద్యా మండలి కాస్త తెలంగాణ ఉన్నత విద్యా మండలిగా ఏర్పడటంతో.. అప్పటి వరకు చెల్లిస్తూ వస్తున్న అద్దెను చెల్లించడం ఆపేశారు. అప్పటి నుంచి ఉన్నత విద్యా మండలి కొనసాగుతున్న భవనానికి వస్తున్న విద్యుత్ బిల్లులతోపాటు వాటర్ బిల్లులను చెల్లిస్తుంది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి భవనంలోనే తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టిఏఎఫ్ఆర్‌సి) ఆఫీస్ కూడా కొనసాగుతోంది. 1988లో ఏర్పడిన ఉన్నత విద్యా మండలి.. ఆ మరుసటి సంవత్సరం నుంచే ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షలను నిర్వహించడం ప్రారంభించింది. 1989 నుంచే ఎంసెట్ పరీక్షను నిర్వహిస్తూ వస్తోంది. గతంలో ఒక్కో ఏడాది ఒక్కో యూనివర్సిటీ ఎంసెట్‌ను నిర్వహించేలా ఉన్నత విద్యా మండలి చర్యలు తీసుకుంటూ వస్తోంది. 2005 నుంచి జేఎన్‌టీయు హైదరాబాద్ వారే ఎంసెట్(ప్రస్తుత ఎప్ సెట్)ను నిర్వహిస్తున్నారు. 1989 తరువాత ఒక్కో ఏడాది ఒక్కో సెట్‌ను నిర్వహిస్తూ వస్తోంది. గతంలో ఎంబీఏలో వేరుగా, ఎంసీఏ వేరుగా అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు జరిగేవి. ఇప్పుడు అదికాస్త ఐ సెట్‌గా మారి రెండింటికి ఒకటే కామన్ ఎంట్రన్స్ పరీక్షను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎప్ సెట్, ఐ సెట్, లా సెట్, పీజీ లాసెట్, ఈ సెట్, పీజీ ఈ సెట్, ఎడ్ సెట్, పీఈ సెట్‌తోపాటు కామన్ పీజీ ఎంట్రన్స్ నిర్వహణ బాధ్యతలను కూడా ఉన్నత విద్యా మండలే నిర్వహిస్తోంది. వీటన్నింటినీ ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ వస్తోంది. దీంతోపాటే 2016 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలను నిర్వహించడానికి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)ను నిర్వహిస్తూ వస్తోంది. ఇలా ప్రవేశ పరీక్షలను నిర్వహించడమే కాకుండా యూనివర్సిటీలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ వస్తున్న సంస్థ తెలంగాణ ఉన్నత విద్యా మండలి. అటువంటి ఉన్నత విద్యా మండలికి సొంత భవనం లేదు. తమకు సొంత భవనం ఉండాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ నేపథ్యంలో 2023లో ప్రస్తుతం ఉన్నత విద్యా మండలి కొనసాగుతున్న స్థలం జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ(జేఎన్ఏ అండ్ఎఫ్ఏయు) కాదని సాంకేతిక విద్యా శాఖకు చెందిన స్థలమని.. దానిని ఉన్నత విద్యా మండలి తీసుకోవడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలుపుతూ రూ. 6.65 కోట్లను జేఎన్ఏ అండ్ ఎఫ్ఏయుకి చెల్లించాలని సూచిస్తూ ఉన్నత విద్యామండలి కార్యదర్శికి లేఖ రాశారు. ఆ తరువాత కొత్త యూనివర్సిటీ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడంతో కథ మళ్లీ మొదటి కొచ్చింది. దీంతో మరోసారి ఉన్నత విద్యా మండలి ప్రభుత్వా నికి లేఖ రాసింది. ఉన్నత విద్యా మండలికి భవనాన్ని ఇవ్వడా నికి ప్రభుత్వం కొన్ని భవనాలను పరిశీలించాలని సూచించింది. వాటిల్లో బషీర్ బాగ్‌లోని ఎస్‌సిఈఆర్‌టి ఆఫీసులో, రాజీగం జ్‌లోని బుద్ధభవన్‌లో, మాసబ్‌ట్యాంక్‌లో ఉన్న పురపాలక శాఖ డైరెక్టర్ కార్యాలయంలో కొన్ని అంత స్తులను అధికారులు పరిశీలించారు. రీసెంట్‌గా సైఫాబాద్‌లోని పెన్షనర్ భవనంలో ఒక అంతస్తును పరిశీలించారు. ఎక్కడైనా తమకు పార్కింగ్‌కి ఇబ్బంది లేకుండా సౌకర్యవంతంగా ఉండే భవనాన్ని కేటాయించాలని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, కార్యదర్శితోపాటు ఉద్యోగులు, సిబ్బంది కోరుతున్నారు.

# ఇంజినీరింగ్ ఫీజుల కమిటీ నేడు భేటీ

**హైదరాబాద్, ప్రభాతవార్త, జూలై 28:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులను నిర్ణయించడానికి ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ నేడు(మంగళవారం) సమావేశం కానుంది. సచివాలయంలో మొదటి సమావేశాన్ని నిర్వహించనున్నారు. కమిటీలో వచ్చే ప్రతిపాదనల మేరకు కమిటీ తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ జీవో ఎంఎస్ నంబర్ 29ని ప్రభుత్వం జారీ చేసిన విషయంతెలిసిందే. 2025-28 బ్లాక్ పిరియడ్‌కి సంబంధించి ప్రైవేటు ఇంజనీరింగ్‌తోపాటు ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, ఎంఈడీ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ తదితర వృత్తివిద్య కోర్సులను అందిస్తున్న కాలేజీల్లో ట్యూషన్ ఫీజును నిర్ధారణ చేయడం కోసం ప్రభుత్వం కమిటీని నియమించిన విషయం తెలిసిందే. తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టిఏఎఫ్ఆర్‌సి) 2025-28 బ్లాక్ పీరియడ్ కోసం ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ ప్రొఫెషనల్ కాలేజీలు ఏఎఫ్ఆర్‌సికి సమర్పించిన ఫీజు ప్రతిపాదనలు.. సంబంధిత సుప్రీంకోర్టు, హైకోర్టుల పారామీటర్స్.. నిబంధనలు, పరతులకు భిన్నంగా ఉన్నాయని ఈ నేపథ్యంలో ప్రైవేటు కాలేజీల్లో ఫీజు నిర్ధారణ కోసం పారామీటర్లను పరిశీలించి ప్రతిపాదనలు, సూచనలను చేయడానికి కమిటీని వేయాలని కోరగా.. ప్రభుత్వం 10 మందితో కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బలకిష్టారెడ్డి ఛైర్‌పర్సన్‌గా, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మెంబర్ సెక్రటరీగా ఉన్నారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha Digital

29-7-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 178 పేజీలు: 8+16 వెల: 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


# బిసిల 42% రిజర్వేషన్లకోసం

# ఛలో ఢిల్లీ



సోమవారం హైదరాబాద్‌లో కేబినెట్ వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్. చిత్రంలో మంత్రి వాకిటి శ్రీహరి

## ఆగస్టు 5,6,7 తేదీల్లో హస్తినలో ఒత్తిడికి కార్యాచరణ

తొలి రోజు పార్లమెంటులో విపక్ష ఎంపీలతో వాయిదా తీర్మానం

తర్వాత మంత్రులు, ఎంపీలతో జంతర్‌మంతర్ వద్ద ధర్నా

3వ రోజు 200 మంది ఎంపీలతో కలిసి రాష్ట్రపతికి వినతి పత్రం

బిసిల రిజర్వేషన్లు కోరే వారు మాతో ఢిల్లీకి రావాలి

కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వివరించిన మంత్రి పొన్నం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై28:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై కల్పించే బిల్లులను వెంటనే ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సాయంత్రం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో బీసీల రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని అందుకు సంబంధించిన కార్యాచరణను నిర్ణయించుకున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ఆగస్టు 5వ తేదీన బీసీల రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యానికి నిరసన తెలిపేందుకు పార్లమెంట్‌లో పార్టీ ఎంపీల ద్వారా వాయిదా తీర్మానం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు 5,6,7 తేదీలలో ఢిల్లీలో కేంద్రంపై ఒత్తిడి చేసేందుకు కార్యాచరణను నిర్ణయించింది. కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయాలను బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు కొండా సురేఖ,వాకిటి శ్రీహరితో కలిసి మీడియాకు వివరించారు. ఆగస్టు 6వ తేదీన రాష్ట్రంలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులందరితో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయం తీసుకున్నారు.. మరుసటి రోజున ఆగస్టు 7వ తేదీన ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు దాదాపు 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం కోరుతూ వినతి పత్రం అందించాలని నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఈ ఏడాది మార్చిలోనే అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించింది. విద్యా ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరో బిల్లును అదే రోజున ఆమోదించింది. మార్చి 17న తెలంగాణ అసెంబ్లీ, మార్చి 18న తెలంగాణ కౌన్సిల్ ఆమోదించిన ఈ >>2



జార్జియాలోని బతుమీలో సోమవారం విజయానంతరం మీడియాతో దివ్య దేశ్‌ముఖ్

## వరల్డ్ చెస్ ఛాంపియన్‌గా

# దివ్య దేశ్‌ముఖ్

## ఫిడే మహిళల వరల్డ్‌కప్ -25లో 'గ్రాండ్ మాస్టర్' హంపి ఓటమి

### ఇది ఆరంభం మాత్రమే: దివ్య

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల వరల్డ్ కప్-2025, ఫైనల్‌లో భారత్‌కు చెందిన 19 ఏళ్ల అమ్మాయి దివ్య దేశ్‌ముఖ్ సంచలనం సృష్టించింది. తనకంటే సీనియర్, భారత్ గ్రాండ్ మాస్టర్ 38 ఏళ్ల కోనేరు హంపిని చిత్తుగా ఓడించింది. ఫిడే వరల్డ్ కప్ టైటిల్ కైవసం చేసుకున్న తొలి భారతీయ మహిళగా రికార్డు నమోదు చేసింది. జార్జియాలోని బతుమీ వేదికగా సోమవారం జరిగిన టై బ్రేకర్‌లో హంపి తొలుత నల్ల పావులతో ఆడగా, దివ్యతో కలిసి డ్రా చేసుకుంది. 15 నిముషాల పాటు సాగిన గేమ్‌లో 81 ఎత్తుల తర్వాత ఇద్దరూ ఎట్టకేలకు డ్రాకు అంగీకరించారు. అనంతరం 15 నిముషాల రెండో ర్యాపిడ్ మ్యాచ్‌లో హంపి తెల్ల పావులతో ఆడగా, దివ్య నల్ల >>2

# ఇక మీనాక్షి పాదయాత్ర



## 'స్థానిక' సమరానికి శ్రమదానంతో కదలనున్న కాంగ్రెస్

## పరిగి నియోజకవర్గం రంగాపూర్‌లో 31న ఆరంభం


### పాల్గొననున్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు

**హైదరాబాద్,జూలై 28,ప్రభాతవార్త:** తెలంగాణలో స్థానిక సమరంకు కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేసేందుకు పాదయాత్ర శ్రమదానంతో పార్టీ నాయకగణం కాలుకదువుతోన్నది. కార్యకర్తలతో సమావేశం నిర్వహించి స్థానిక సమస్యలపై ఒక కార్యాచరణ రూపొందించే దిశగా అడుగులు వేస్తున్నది. ఇందులో భాగంగా రాత్రి గ్రామంలోనే రాష్ట్ర నాయకగణం బసచేసేలా ఏర్పాట్లు చేశారు. మొదటి విడత వారం రోజుల కార్యక్రమాన్ని ప్రకటించారు. ఎఐసిసి ఆదేశానుసారం ఈ నెల 31వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లాలలో ఒక నియోజక వర్గంలో జిల్లా స్థాయి పాదయాత్ర శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించేందుకు టిపిసిసి ప్రణాళిక రూపొందించింది. ఈ కార్యక్రమాలలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొంటారు.నిర్ణయించిన తేదీలలో నియోజకవర్గంలోని ఒక ముఖ్యమైన కేంద్రంలో సాయంత్రం 5 గంటల నుంచి 10 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి, అనంతరం అదే ప్రాంతంలో కాంగ్రెస్ కార్యకర్తలతో పల్లె నిద్ర చేయనున్నారు. మరుసటి రోజు తెల్లవారు జామున లేచి గ్రామంలో పెద్ద ఎత్తున శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం ఆ జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు, మండలం అధ్యక్షుడు, టిపిసి సభ్యులు, ఎంపిపిలు, జెడ్పీటిసిలు, గ్రామ సర్పంచులు.. ఇలా ఆ ఉమ్మడి జిల్లాకు చెందిన కీలక నేతలతో సమావేశం నిర్వహించి, సాయంత్రం మరో నియోజకవర్గంలో పాదయాత్ర కార్యక్రమాలు చేపట్టనున్నారు.మొదటి విడతగా ఆరు జిల్లాల్లో ఒక్కో నియోజక వర్గాన్ని ఎంపిక చేసుకొని జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించాలని ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షినటరాజన్ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం తో ప్రారంభమై వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో ముగించనున్నారు. జూలై 31న సాయంత్రం రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం రంగాపూర్ గ్రామంలో సాయంత్రం ఐదుగంటలకు పాదయాత్ర చేసి అక్కడే రాత్రి బసచేస్తారు. ఆగస్టు1న ఉదయం 11 గంటలకు శ్రమదానం,కార్యకర్తలతో మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం నిర్వహిస్తారు. మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో అదేరోజు సాయంత్రం >>2

## మన సైనిక సత్తాకు 'సిందూర్' నిదర్శనం

లోక్‌సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

22 నిముషాల్లోనే ఆపరేషన్ పూర్తి


సోమవారం లోక్‌సభలో ప్రసంగిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, జూలై 28:** భారత సైన్యం సత్తాకు ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్టలేనిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో >>2



# ఆ ముగ్గురు 'ఎన్‌కౌంటర్'

## ఉగ్రముష్కరులను మట్టుబెట్టిన 'ఆపరేషన్ మహాదేవ్'

### దాడి సూత్రధారి సులేమాన్‌షా కూడా మృతి

**న్యూఢిల్లీ, జూలై 28:** జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ముష్కరదాడికి ప్రతీకారంగాపాక్‌కు గుణపాఠం చెప్పేందుకు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులోచర్చజరుగుతున్న సమయంలోనే ఆదాడికి సూత్రదారులుగా భావిస్తున్న ముగ్గురు ఉగ్రవాదులను మన భద్రతా దళాలు మట్టుబెట్టాయి. విశ్వసనీయమైన సమాచారం అందుకున్న బలగాలు ఒక్కసారిగా భారీ సంఖ్యలో వారిని చుట్టుముట్టి అంతమొందించాయి. పహల్గాం దాడికి సూత్రధారిగా భావిస్తున్న సులేమాన్‌షా అలియాస్ మూసాఈ ఎన్‌కౌంటర్‌లో హతం అయ్యారు. శ్రీనగర్‌కు సమీపంలో దట్టమైన అటవీప్రాంతంలో ముగ్గురు పాకిస్తానీ ఉగ్రవాదులను మట్టుబెట్టారు. వీరిలో ఇద్దరు పహల్గాం దాడిలోపాల్గొని 26 మంది అమాయక పర్యాటకులను కాల్చివేసిన సంఘటలో పాల్గొన్నట్లు గుర్తించారు. సులేమాన్‌షా నిజానికి లష్కరేతాయిబా ఉగ్రవాదిగా ఉన్నాడు. ఏప్రిల్ 22న జరిగిన దాడికి అతడే సూత్రధారి అనికూడా అధికారులు నిర్ధారించారు. సోమవారంనాటి కీలక ఆపరేషన్‌కు మన అధికారులు ఆపరేషన్ మహాదేవ్ అని పేరుపెట్టారు. సులేమాన్‌తోపాటు మరో ఇద్దరిపేర్లను కూడా గుర్తించారు. అబూ హంజా, యాసిర్‌లుగా చెప్తున్నారు. యాసిర్‌కూడా పహల్గాం దాడిలో పాలొనగన్న ఉగ్రవాదేనని సైన్యం ప్రకటించింది. సెక్యూరిటీ పరంగా ఆర్మీ, సిఆర్‌పిఎఫ్, జమ్ము కాశ్మీర్‌పోలీసులు >>2

# కదలని 'బనకచర్ల'



## తెలంగాణ అభ్యంతరాలతో ఇంకా పనులు చేపట్టని ఎపి

### రాజ్యసభలో కేంద్ర మంత్రి రాజ్ భూషణ్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై28:** బనకచర్ల ప్రాజెక్ట్ పనులు ఇంకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్ట లేదని కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ... లేఖ రాసిందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక ఆర్థిక అంచనాల కోసం కేంద్రం తగిన ప్రక్రియను అనుసరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌పై సంబంధిత అధికారులు, పరీవాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ నేత, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర జల శక్తి మంత్రి రాజ్ భూషణ్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. సముద్రంలోకి వృథాగా వెళ్లే గోదావరి మిగులు జలాలను రాయలసీమకు తరలించి.. సస్యశ్యామలం చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఆ క్రమంలో గోదావరిపై బనకచర్ల ప్రాజెక్ట్‌ను రూ.81,900 కోట్లతో నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ క్రమంలో అఖిల పక్షం ఏర్పాటు చేసి.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని పలువురు మంత్రులు ఢిల్లీలోని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను >>2

## 'సృష్టి' మోసాలపై హెచ్‌ఆర్‌సి ఆగ్రహం

### ఆగస్టు 28లోగా నివేదిక ఇవ్వాలని వైద్యఆరోగ్యశాఖకు ఆదేశాలు

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** సృష్టిఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారంపై రాష్ట్రమానవ హక్కుల కమిషన్(ఎస్‌హెచ్‌ఆర్సీ) ఆగ్రహం వ్యక్తం చేసింది. పలు పత్రికల్లో వచ్చిన వార్త కథనాల ఆధారంగా ఈ కేసును సుమోటోగా స్వీకరించినట్లు తెలిపింది. అక్రమ సరోగసీ, నవజాత శిశువుల విక్రయాన్ని తీవ్రంగా పరిగణించాలన్న ఎస్‌హెచ్‌ఆర్సీ, దీనిపై సమగ్ర విచారణ జరిపి ఆగస్టు 28లోగా నివేదిక అందజేయాలని వైద్యారోగ్యశాఖకు ఆదేశాలు జారీ చేసింది.

**గతంలో సంతానం పొందిన దంపతుల వివరాల సేకరణ**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన యూనివర్సల్ 'సృష్టి' ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. సంతానం కోసం డా.నమ్రతను ఆశ్రయించిన దంపతులను తన మాయమాటలతో బుట్టలో వేసుకుని వారి నుంచి రూ. లక్షల్లో ఫీజులు వసూలు చేసినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. ఐవీఎఫ్, ఐయూఐ, సరోగసీల ద్వారా సంతానం బిడ్డను అన్మనివ్వచ్చని నమ్మించి ఎంతో మంది దంపతులను మోసం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే డాక్టర్ నమ్రతతో సహా 8 మందిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

**దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు..**

ఎలాంటి అనుమతులు లేకుండా ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహిస్తూ అక్రమ మార్గంలో కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా డాక్టర్ నమ్రత చేసిన ఆరాచకాలపై >>2

## ఘోష్ నివేదిక

# రేపో, మాపో!

### 31తో ముగియనున్న కమిషన్ కాలపరిమితి

**హైదరాబాద్,జూలై 28,ప్రభాతవార్త:** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుబాటు, అవకతవకలపై న్యాయ విచారణ కోసం జస్టిస్ వేసిన పిసిఘోష్ న్యాయవిచారణ కమిటీ ఇచ్చే నివేదికపై అందరిలో ఆసక్తి పెరుగుతోంది. సోమవారం కేబినెట్ ఉండటంతో పీసీ ఘోష్ నివేదిక ప్రభుత్వంకు సమర్పించలేకపోయారని తెలిసింది. వచ్చే మూడు రోజుల్లో ప్రభుత్వంకు తన నివేదిక అందించే అవకాశం ఉంది. ఈ విచారణకు సంబంధించిన తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేందుకు పీసీ ఘోష్ కమిషన్ సర్వం సిద్ధం చేసుకుంటోంది. ఈ నెల 31న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పదవీ కాలం ముగియనుంది. దాంతో అదే రోజున పీసీ ఘోష్ కమిషన్ వద్ద నుంచి తుది రిపోర్ట్‌ను ఇరిగేషన్ శాఖ తీసుకోనుంది. నిన్నే కోల్‌కతా నుంచి >>2




## ఇంకా అద్దె భవనంలోనే

# 'ఉన్నత విద్య'

## 37 యేళ్లుగా సొంతభవనం లేక అవస్థలు

## ప్రభుత్వానికి పలు లేఖలు రాసినా ఫలించని వైనం

### పర్మినెంట్ బిల్డింగ్ కావాలంటున్న ఉద్యోగులు

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్యను క్రమపద్ధతిలో నడిపించడంలో ముందుంటున్న తెలంగాణ ఉన్నత విద్యా మండలికి సొంతం భవనం లేదు. గత 37 ఏళ్లుగా సొంతం భవనం లేకుండా.. అద్దె భవనాల్లోనే కొనసాగుతూ వస్తోంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చే వరకు అద్దె కూడా చెల్లించేవారు. ప్రత్యేక రాష్ట్రంఏర్పడిన తరువాత అద్దెచెల్లించకుండా విద్యుత్ బిల్లులతో పాటు త్రాగునీటి బిల్లులను చెల్లిస్తూ వస్తోంది. ఉన్నత విద్యను గాడిలో పెడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఉన్నత విద్యలో దేశంలోనే ముందుండేలాగా చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతున్న ఉన్నత విద్యా మండలికి సొంత భవనం కావాలని ఉద్యోగులు, సిబ్బంది కోరుకుంటున్నారు. తమకు ఒక సొంత భవనం కేటాయించాలని.. లేకపోతే కనీసం సొంత భవనం చూపిస్తే తాము దానిని కొనుగోలు చేసుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నామంటూ.. తెలంగాణ ఉన్నత విద్యా మండలి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. 1988లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో ఉన్నత విద్యను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వానికి ఉన్నత విద్యా సంస్థలకు అనుసంధానంగా ఉన్నత విద్యా మండలిని ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి కార్యాలయం ప్రస్తుత పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయంలో కొనసాగింది. 2004 వరకు అక్కడే కొనసాగిన ఉన్నత విద్యా మండలి కార్యాలయం.. 2005లో మాసబ్‌ట్యాంక్‌లో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలోకి మార్చబడింది. అయితే ఇక్కడ ఉన్నత విద్యా మండలికి కేటాయించిన భవనం కోసం స్క్వేర్ మీటర్‌కి ఇంత అంటూ అద్దెను చెల్లించినట్టు >>2

## హైకోర్టుకు నలుగురు

# కొత్త జడ్జీల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై28:** తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల చేసిన సిఫార్సులను ఆమోదిస్తూ నలుగురు కొత్త జడ్జీల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో హైకోర్టులో న్యాయ వ్యవస్థ మరింత బలపడనుందని న్యాయవర్గాలు అభిప్రాయ >>2